సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

■ ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ■ పాల్గొన్న ఉన్నతాధికారులు ■ జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు

కొడంగల్: సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్‌లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్..

తాండూరులో సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్..

కొడంగల్, అక్టోబర్ 30: పూర్తి అవగాహన ఉన్నప్పుడే సర్వే పకడ్బందీగా చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందని, ఎటువంటి సందేహాలు ఉన్నా అవగాహన కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండలం వారీగా, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ పరిధిలో సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేపై ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు సర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు నివాస గృహాల జాబితా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఆ తరువాత 6వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఇంటింటి సర్వే పూర్తి చేయాల్సి ఉందన్నారు. మరో 9 రోజుల పాటు చేపట్టిన సర్వేను డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉంటుందని, మొత్తంగా వచ్చే నెల 26వ తేదీ వరకు సర్వే పూర్తి కావాలని తెలిపారు. సర్వే ఫాంలో మొత్తం 56 అంశాలు పొందుపరచాల్సి ఉంటుందని, ఎటువంటి తప్పులకు తావు లేకుండా సర్వే చేపట్టాల్సిన బాధ్యత ఎన్యూమరేటర్లతో పాటు సూపర్‌వైజర్లకు ఉంటుందని సూచించారు. పంచాయతీ సెక్రెటరీలు,అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏ బుక్‌కీపర్లు, ఆశా కార్యకర్తలను ఎన్యూమరేటర్లుగా, అగ్రికల్చర్ ఏఈవోలు, సీనియర్ అసిస్టెంట్‌లు, ఆర్‌ఐలు సూపర్‌వైజర్లుగా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లను పర్యవేక్షించడంతో పాటు ఇంటింటి సర్వేను పరిశీలించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జ్ఞానేశ్వర్, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు అందే దిశగా సర్వే

వికారాబాద్: ప్రభుత్వ పథకాలు పేదలకు అందే దిశగా సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు. బుధవారం సర్వేపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మెప్మా సిబ్బంది, ఆశా వర్కర్లు, రిసోర్స్ పర్సన్, అంగన్‌వాడీ టీచర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ హాజరయ్యారు. ఎన్యూమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని ఆయన సూచిం చారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమా చారాన్ని క్రోడీకరించాలని ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో సీపీవో అశోక్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మెప్మా పీడీ రవికుమార్ పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో శిక్షణకు హాజరైన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు

తప్పులు దొర్లకుండా చూసుకోవాలి

తాండూరు రూరల్: క్షేత్రస్థాయిలో శిక్షణ పొందిన వారు సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక ఆర్థిక కులగణన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్స్ శిక్షణలో పొందిన అంశాలను క్షుణంగా అధ్యయనం చేసి, క్షేత్రస్థాయిలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటింటికీ తిరుగుతూ ఖచ్చితంగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన సర్వే పై ప్రభావం ఉంటుందన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, పలువురు అధికారులు ఉన్నారు.

నవాబుపేట: సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు నవాబుపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనురాధ ఆధ్వర్యంలో మండలాధికారులతో శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. మండల స్పెషలాఫీసర్, డీఏవో హాజరయ్యారు. కుటుంబ సర్వేను తప్పులు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీవో విజయ్‌కుమార్, ట్రైనర్స్, పాల్గొన్నారు.

మర్పల్లి: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సక్రమంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఎంపీడీవో రాజమల్లయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ, టీఏలు, ఏఈవోలు, అంగన్‌వాడీ టిచర్లు, ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి తప్పులు దొర్లకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలన్నారు.. సర్వేకు వెళ్లినప్పుడు కుటుంబ సభ్యులు లేకపోతే మరుసటి రోజు వెళ్లి సర్వే చేయించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుశీల్ కుమార్, ఏవో శ్రీకాంత్, ఏపీవో అంజిరెడ్డి, ఏపీఎం మధుకర్ తదితరులు పాల్గొన్నారు..

దౌల్తాబాద్: మండలంలోని అన్ని గ్రామాల్లో త్వరలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు.బుధవారం దౌల్తాబాద్ మండల జడ్పీ హైస్కూల్‌లో ఎన్యూమరెటర్లకు సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమిస్తామని, ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ నియమిస్తామన్నారు.

కులకచర్ల: నవంబర్ 6 నుంచి నిర్వహించే కులగణన సర్వేను విజయవంతం చేసేందుకు సిబ్బంది కృషిచేయాలని కులకచర్ల మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. బుధవారం కులకచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కులకచర్ల, చౌడాపూర్ మండలాల ఎన్యూమరేటర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఎన్యూమరేటర్‌కు కుటుంబాలను కేటాయించడం జరుగుతుందని, దీని ప్రకారం 56 కాలంల ఫార్మాట్‌ను వారు చెప్పిన వివరాలను నమోదు చేయాలన్నారు. ఆర్థిక, కుల గణన, విద్య వంటి వాటిపై సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. సర్వేను పకడ్బందీగా నిర్వ హించేందుకు సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ మురళీధర్, వివిధ గ్రామాల ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మా పోరాటానికి మద్దతు ఇవ్వండి

సీపీఐ నేత కూనంనేని కలిసిన ఫార్మా వ్యతిరేక పోరాట సమితి నాయకులు



ఎమ్మెల్యే కూనమనేని కలిసిన ఫార్మా వ్యతిరేక పోరాట సమితి నాయకులు

కొడంగల్, అక్టోబర్ 30: కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలో మొత్తం ఐదు గ్రామాల్లో ఫార్మా చిచ్చు ఏర్పడిందని, పచ్చటి పొలాలను ప్రభుత్వం లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నది కావున భూములను కాపాడుకునేందకు మీ వంతు సాయం అందించాలని ఆయా పార్టీ నాయకులను ఫార్మా వ్యతిరేక పోరాటసమితి ఆధ్వర్యంలో కలిసి మద్దతు కోరారు. బుధవారం హైదరాబాద్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావును కలిసి తమ బాధలను తెలుపుకున్నారు. ఈ ఫార్మా భూ బాధిత రైతులు పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారడి జీవనం కొనసాగిస్తారని, వ్యవసాయం తప్ప వారికి మరేది తెలియదని నాయకులు వివరించారు. ఎకరం, రెండు ఎకరాలు ఉన్న రైతులు భూములను కోల్పోతే ఏవిధంగా బతకాలో అర్థం కాక ఆరు నెలలుగా ఆందోళన చెందుతున్నట్లు వాపోయారు. ఆరు నెలలుగా పోరాటం కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వారి పని వారు చేసుకుంటూ భూములను లాక్కోవడమే ప్రధానంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యమానికి మీ మద్దతు కోరుతున్నామన్నారు. స్పందించిన ఆయన రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తా

మండల నూతన తహసీల్దార్ బి.వెంకటేశ్ ప్రసాద్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది

పెద్దేముల్, అక్టోబర్ 30: మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడానికి తన వంతుగా కృషి చేస్తానని పెద్దేముల్ మండల నూతన తహసీల్దార్ బి.వెంకటేశ్‌ప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో సమయపాలన పాటిస్తూ, సిబ్బంది సమన్వయంతో సమస్యలను పరిష్కరిస్తానన్నారు. నూతనంగా తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.వెంకటేశ్‌ప్రసాద్‌ను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రిచర్డ్స్ సైమన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇతర సిబ్బంది మహేశ్,రమేశ్, శ్రీను, బసంత్ రెడ్డి, హరీశ్, ముస్తఫా, భాగ్యలక్ష్మీ, లక్ష్మీ, వెంకటయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు

వికారాబాద్, అక్టోబర్ 30: మహిళలు, విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వికారాబాద్ సీఐ బీమ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని గౌతమి కళాశాలలో పోలీస్ కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి నిషేధం గురించి, రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్ , బ్యాంకింగ్, ఆన్లైన్ మోసాల గురించి, మహిళలపై జరుగుతున్న నేరాలపై , అత్యవసరమైన సమయం లో 100 డయల్, షీ టీమ్ వినియోగం గురించి విద్యార్థులకు వివరించారు. మహిళలు, బాలికలు , విద్యార్థినులు తమ పైన జరిగే నేరాలను, వేధింపుల గురించి వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించి సహాయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గౌతమి కాలేజ్ ప్రిన్సిపాల్ , జిల్లా కళాజాత బృందం అధికారులు పాల్గొన్నారు.

పెద్దేముల్, అక్టోబర్ 30: మండల పరిధిలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంకిత స్వచ్ఛంద సంస్థ వారు బుధవారం బ్యాగులు, మ్యాట్‌లు, పాదరక్షలు కలిగిన కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గోబ్రాయ్‌నాయక్, గ్రామ మాజీ సర్పంచులు చంద్రయ్య, లాజర్, పాఠశాల ఉపాధ్యాయులు సలీం, సంతోష్ కుమార్,అంకిత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి నర్సింహులు గౌడ్, గ్రామ పెద్దలు ఇసాక్, పండరి తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల, అక్టోబర్ 30 : మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలకు చెందిన ఆరో తరగతి నుంచి పదో తరగతి చదవుతున్న విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ సంధ్యా ఆనంద్ బుధవారం ఉచితంగా బూట్లు, సాక్స్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాండురంగయ్య, పాఠశాల చైర్మన్ సుధా రాములు, ఉపాధ్యాయులు సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహమూద్, స్థానిక నాయకులు ఆనంద్, శంకర్, నీల, రాఘవేందర్, పసుల మల్లయ్య, రాములు, వాడల బాలచంద్రయ్య, వెన్నచేటి ఆంజనేయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళల ఉపాధికల్పన కోసం ప్రత్యేక ఏర్పాట్లు

దోమ, అక్టోబర్ 30: మహిళల ఉపాధికల్పన కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఏపీఎం సురేశ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన జయలక్ష్మీ మహిళా సంఘం సభ్యురాలు అయిన మంగమ్మకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యాంగిల్ స్టోర్, క్లాత్ స్టోర్‌ల ఏర్పాటుకు గాను మూడు లక్షల రూపాయల బ్యాంకు లోనుతో పాటుగా గ్రామ సంఘం నుంచి మరో యాభైవేల రూపాయలను మంజూరు చేశారు. బుధవారం స్టోర్‌ను మహిళా సంఘం సభ్యులతో కలిసి ఏపీఎం సురేశ్‌ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీలు శ్రీశైలం,జంగయ్య, లక్ష్మారెడ్డి, వీవోఏలు ఆంజనేయులు, బాలయ్య పాల్గొన్నారు.

కొడంగల్, అక్టోబర్ 30: దీపావళి పండుగలో ప్రధానంగా ఉపయోగించే ప్రమిదల అలంకరణపై స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్ బుధవారం విద్యా ర్థులకు శిక్షణ ఇచ్చాడు. విద్యార్థులు శ్రద్ధతో వాటికి రంగులతో పాటు కుందన్‌లతో చక్కగా అలంకరించారు. చిత్రలేఖనంలో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్‌పై ఉత్సాహాన్ని కలిగించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కులకచర్ల, అక్టోబర్ 30 : కులకచర్ల ప్రధాన చౌరస్తాలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు మారుతీకిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వనమోదు కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కరణం ప్రహ్లాద్‌రావు, మిట్టా పరమేశ్వర్‌రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు సౌమ్యావెంకట్‌రాంరెడ్డి, వెంకటయ్యగౌడ్, మహిపాల్, మండల అధ్యక్షుడు సూర్యకాంత్, కులకచర్ల మాజీ సర్పంచ్ జానకీరాం, బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలంపేట పెద్ద చెరువులోకి ఎవరూ వెళ్లరాదు

దౌల్తాబాద్,అక్టోబర్ 30: మండలంలోని బాలంపేట గ్రామంలోని పెద్ద చెరువులోకి ప్రజలు ఎవరూ వెళ్లరాదని అటవీశాఖ అధికారి మహ్మద్ ఫారీకొద్దీన్ బుధవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశాడు. మూడు రోజుల క్రితం గ్రామస్తులకు మొసలి కనిపించడంతో గ్రామ రైతులు ఆందోళనకు గురయ్యారు. మొసలి ఆనవాళ్లు ఉన్నది వాస్త వం అని తేలడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. త్వరలోనే గజఈతగాళ్ల సాయంతో మొసలిని పట్టుకుంటామని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

కొడంగల్, అక్టోబర్ 30 : దేశంలో అత్యధిక మెజారిటీ ఉన్న ఓబీసీలకు ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగ, విద్యారంగాల్లో సామాజికంగా రిజర్వేషన్లు కల్పించాలని ముదిరాజ్ మండల అధ్యక్షుడు కూరవెంకటయ్య, వామపక్ష నాయకుడు బుస్స చంద్రయ్య పేర్కొన్నారు. బుధవారం భారత్ ముక్తి మోర్చా బహుజన క్రాంతి మోర్చా ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా జనాభా కులగణన చేపడుతున్నటువంటి ప్రభుత్వం కులగణన ఎవరి జనాభా ఎంతనో దాని ప్రకారం రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు

కల్‌ఖోడా చెరువు తూములో నుంచి

వృథాగా పోతున్న నీళ్లు

పత్తి పొలంలో నీళ్లు చేరి నష్టం

మర్పల్లి, అక్టోబర్ 30 : చెరువు తూములో నుంచి వృథాగా పోతున్న నీళ్లు... ఐదు ఎకరాల పత్తి పొలంలో నీళ్లు చేరిన ఘటన మండలంలోని కల్‌ఖోడా చెరువు వద్ద బుధవారం చోటుచేసుకుంది.. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం స్థానిక రైతులు పొలానికి వెళ్లగా పత్తి పొలం మొత్తం నీళ్లు ఉన్నాయని, చెరువు వద్దకు వెళ్లి చూడగా తూములో నుంచి నీళ్లు వస్తున్నాయని తెలిపారు.. వృథాగా ప్రవహించడంతో గ్రామానికి చెందిన బంట్వారం లింగమ్మ, బాలమణి, ఫాతిమా బేగానికి చెందిన రైతుల పొలంలోకి నీళ్లు చేరి పత్తి పంట నీట మునిగిపోయిందని, దీంతో పంట పూర్తిగా నష్టం జరిగినట్లు తెలిపారు. తూములో నుంచి నీళ్లు వృథాగా పోవడంతో అందులో ఉన్న చేపలు నీళ్లలో కొట్టుకు పోయినట్లు మత్స్యకారులు వాపోయారు.. 40 మత్స్యకారుల కుటుంబాలు చెరువుపై ఆధారపడి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు ఫోన్‌చేసినా బుధవారం సాయంత్రం వరకు కూడా రాలేదని పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులతో పాటు మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే

చర్యలు తప్పవు

పరిగి, అక్టోబర్ 30: ఉపాధ్యాయులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పరిగి మండల విద్యాధికారి ఎం.గోపాల్ పేర్కొన్నారు. బుధవారం పరిగి మండలం యాబాజీగూడ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్‌లు పరిశీలించారు. ఎప్పటికప్పుడు రిపోర్టులు అప్‌డేట్ ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులకు చక్కటి బోధన అందించాలని సూచించారు. విద్యాబోధన పట్ల శ్రద్ధా సక్తులు చూయించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

తప్పిపోయిన చిన్నారి

వికారాబాద్, అక్టోబర్ 30 : వికారాబాద్ పట్టణానికి బుధవారం మూడు సంవత్సరాల చిన్నారి తప్పిపోయి వచ్చింది. జిల్లా మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల శాఖ వికారాబాద్ జిల్లాలోని శిశు గృహం నందు చిన్నారికి రక్షణ కల్పించినట్లు డీడ బ్ల్యూవో కృష్ణవేణి తెలిపారు. ఈ పాప మరాఠీలో మాట్లాడుతుం దన్నారు. బాలిక తల్లిదండ్రులు తగిన ఆధారాలు చూపించి తీసుకెళ్లాలన్నారు. ఈ పాపను వికారాబాద్ జిల్లా కేంద్రం ఎన్నెపల్లిలోని బాలరక్షక్ భవనంలో ఉంచినట్లు తెలిపారు.

దివ్యాంగులకు పరికరాలు అందించాలి


సీడీపీవోకు వినతి పత్రం అందజేస్తున్న దివ్యాంగులు

వికారాబాద్, అక్టోబర్ 30 : జిల్లాలో దివ్యాంగులందరికీ అవసరమైన పరికరాలు అందివ్వాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతు రాజు సుధీర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి సీడీపీవో వెంకటేశ్వరమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ మండలాల్లో గ్రామాల్లోకి వెళ్లినప్పుడు అనేకమంది దివ్యాంగులు ట్రై సైకిల్స్, త్రీ వీలర్ మోటర్ వెహికల్స్, సంకకర్రలు, చార్జింగ్ ట్రై సైకిల్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం తరపున రావాల్సిన సౌకర్యాలను తమకు అందించాలని వారు కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కెప్టెన్‌గా కిష్టాపూర్ విద్యార్థి

కిష్టాపూర్ పాఠశాల విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

దోమ, అక్టోబర్ 30 : రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కెప్టెన్‌గా ప్రాతినిధ్యం వహించే అవకాశం మండల పరిధిలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి జర్పుల రోహిత్‌కు దక్కడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లాల్యానాయక్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో కిష్టాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి రోహిత్ ఉత్తమ ప్రతిభను చాటగా రాష్ట్ర స్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు జిల్లా తరపున కెప్టెన్‌గా ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కిన సందర్భంగా విద్యార్థి రోహిత్‌ను హెచ్ఎం లాల్యానాయక్ వారి ఉపాధ్యాయ బృందం సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై గ్రామస్తులకు అవగాహన

బషీరాబాద్, అక్టోబర్ 30 : సమాజంలో పౌరులందరూ తమ హక్కులను పొందాలని బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని కొర్విచేడ్ ఘని గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవ (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎదటి వ్యక్తి హేళన చేస్తే, కించపరిస్తే చర్యలు ఉంటాయన్నారు. ఒకరి హక్కులకు ఇంకొకరు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్సై గఫార్ మాట్లాడులతూ ఒకరి హక్కులకు ఇంకొకరు భంగం కలిగిస్తే అలాంటి వారిపై కేసు నమోదు నమోదు చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి రాధిక, మాజీ వైస్ ఎంపీపీ ఉల్గాప్ప, గ్రామస్తులు శివ, తదితరులు ఉన్నారు.